



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 26 ఫిబ్రవరి 2026


# గ్రామపంచాయతీల్లో కోల్డ్ వార్...

## సర్పంచ్--ఉప సర్పంచ్--కార్యదర్శుల మధ్య ఆధిపత్య పోరు!

## ఎన్నికల తర్వాత విభేదాల వెల్లువ



**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత కొన్ని గ్రామాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల మధ్య కోల్డ్ వార్ నెలకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పనిచేసిన కార్యదర్శులు మాజీ సర్పంచులకు సహకరించారనే సాకుతో కొత్తగా ఎన్నికైన కొందరు సర్పంచులు వారిని పక్కన పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

"మా మాటే వినాలి" అంటూ హెచ్చరికలు?

నల్ల కలెక్షన్ నుంచి ఇంటి అనుమతుల వరకు చిన్నా--పెద్దా పనులన్నీ తమకు చెప్పి చేయాలంటూ కొందరు సర్పంచులు ఒత్తిడి తీసుకొస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నచ్చకపోతే ట్రాన్స్‌ఫర్ చేసుకోవాలని ప్రత్యక్షంగానే సూచిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

పెండింగ్ బిల్లులపై రాజకీయాలు?

తమకు అనుకూలంగా లేని వ్యక్తులు చేసిన పనులకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకూడదని కొందరు

మిగతా 2 లో..

# కొల్లూరు ఎగ్జిట్ 2 పనులు త్వరలో పూర్తి

- మెదక్ ఎంపీ రఘునందన్ రావు
- సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీ



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన ఓఆర్ఆర్ ఎగ్జిట్ సర్వీస్ రోడ్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు అసంపూర్తిగా వదలివేయటం

మిగతా 2 లో..

# ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాం విజయవంతం



11 లో..

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహీన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న



మిగతా 2 లో..

## నాణ్యతలేని వంటలు వండితే....

# చర్యలు తప్పవు

- -భోజనం, వసతి విషయంలో రాజి పడితే సహించేది లేదు
- -ఎస్ఓ పైన యాక్షన్ తీసుకోవాలని డిఈఓ కు ఫోన్ ద్వారా ఆదేశం
- -జిల్లా కలెక్టర్ కే హైమావతి

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యతలేని వంటలు వండితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె హైమావతి హెచ్చరించారు. రాఘవపూర్ గ్రామ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం వంట సిబ్బంది పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం, వసతి విషయంలో రాజి పడితే సహించేది లేదని వారిని హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామం లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలి కల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సంద ర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థా యిలో పరిశీ లించారు. బిర్యానీ అన్నం నాణ్యత సరిగా లేదని, బిర్యానీలో బిర్యానీ ఆకు లేకుండా ఎలా వండారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వంటలు నాణ్యతగ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని




మిగతా 2 లో..

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..../**

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం పరీక్షల తొలి రోజున కొల్చారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని



మిగతా 2 లో..

## నాణ్యతలేని వంటలు వండితే....

# చర్యలు తప్పవు



(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశించారు. స్టోర్ రూమ్ లో కూరగాయలను, వంట సరుకులను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేసి, చేసిన వంటలకు రిజిస్టర్ రాసిన సరుకులకు అస్సలు పొంతనలేదని ఎస్ఓ పైన ఆగ్రహం వ్యక్తం చేస్తూ యాక్షన్ తీసుకోవాలని డిఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ ను, ఎంపీపీఎస్ లలో మధ్యాహ్న భోజన ప్రక్రియను తనిఖీ చేసి, మెనూ ప్రకారం ఆకుకూర పప్పు ఎందుకు చెయ్యలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ విద్యార్థుల హాజరు ప్రకారం ప్రతి విద్యార్థికి సరిపోయే విధంగా భోజనం వండించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. అనంతరం ప్రాంగణంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు.

# కొల్లూరు ఎగ్జిట్ 2 పనులు త్వరలో పూర్తి



(మొదటి పేజీ తరువాయి..)

పదేళ్లు అధికారంలో ఉన్న అసమర్థతే కారణమని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం కొల్లూరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 2 వద్ద జరుగుతున్న సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీ రఘునందన్ రావు పర్యవేక్షించారు. ఎగ్జిట్ 2 వద్ద పదేళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. మహానగరానికి మణిహారంగా నిర్మించిన అవుటర్ రింగ్ రోడ్డులో ఎగ్జిట్ 2 ఓ సమస్యగా మారిందని అన్నారు. అప్రోచ్ రోడ్డుకు కనెక్టివిటీ లేకపోవటం, రైల్వే లైన్ సమస్యతో ఇక్కడ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగా వదలివేయటం జరిగిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం ప్రజా సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. తాను ఎంపీగా గెలిచిన తరువాత అన్ని శాఖల సమన్వయంతో 25 కోట్లు నిధులను మంజూరు చేయించటం జరిగిందని గుర్తుచేశారు. అదేవిధంగా రెండున్నర ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ నెలాఖరు కల్లా పనులు పూర్తి చేసి ఎగ్జిట్ 2 సర్వీస్ రోడ్డును ప్రజా బాహుళ్యం లోనికి తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సర్వీస్ రోడ్ పూర్తయిన తర్వాత గేటెడ్ కమ్యూనిటీ తెల్లాపూర్, కొల్లూరు, ఉస్మాన్ నగర్, నాగులపల్లి, వెలిమెల గ్రామాల ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు దూరమవుతాయని ఎంపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రాంబాబు గౌడ్, మాజీ కౌన్సిలర్ శంషాబాద్ రాజు, బీజేపీ సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, రవి, నరసింహ, శంకర్ చారి, సత్యనారాయణ, రాజు రెడ్డి, పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల్లో కోల్డ్ వార్...

(మొదటి పేజీ తరువాయి..)

కార్యదర్శులను కోరుతున్నారనే సమాచారం గ్రామస్థాయిలో చర్చనీయాంశంగా మారింది. ఓటమిపాలైన మాజీ ప్రజాప్రతినిధులు అనుకూలంగా ఉంటే సహకారం, లేకపోతే అడ్డంకులన్నట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**కార్యదర్శుల హక్కులపై డిమాండ్లు**

మరికొన్ని గ్రామపంచాయతీలలో ఉప సర్పంచ్ తమకు చెక్ పవర్ ఉన్నందున సమాన హోదా కల్పించాలని కోరుతున్నారు. ప్రత్యేక కుర్చీలు, ప్రత్యేక ఛాంబర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.

**ఉప సర్పంచ్‌లపై కూడా ఆరోపణలు**

కొన్ని చోట్ల సర్పంచ్--ఉప సర్పంచ్ కలిసి కార్యదర్శులను ఇబ్బంది పెడుతున్నారనే వాదనలు ఉంటే, మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్--కార్యదర్శులు కలిసి ఉప సర్పంచ్‌లను పక్కన పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రజా హామీలు పక్కనపెట్టి... ఆధిపత్య పోరు?**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పరస్పర విభేదాలు, ఆధిపత్య పోరాటాలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అధికార పోరాటాలు, వ్యక్తిగత ప్రతిష్ఠల కోసం పరస్పరం ఆరోపణలు చేసుకోవడం తప్ప గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.గ్రామాభివృద్ధి పక్కనపడి వ్యక్తిగత విభేదాలే ముందుకు వస్తున్నాయా? అన్న ప్రశ్నకు సమాధానం కాలమే చెబుతుందని గ్రామస్థులు వ్యాఖ్యానిస్తున్నారు

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారుపరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడితే

# క్రిమినల్ చర్యలు తప్పవు

## టీపీబివో రోహన్ ఠాకూర్
## జిహెచ్ఎంసి భూములలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్ పరిధిలోని సర్వే సంఖ్య 243, 284లలో ప్రభుత్వ భూమిని కబ్జా కు గురై అక్రమ నిర్మాణాలు జరిగాయని తెలుసుకున్న అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. అక్రమ నిర్మాణాలను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాల మేరకు టిపిబివో రోహన్ ఠాకుర్ సిబ్బందితో కూల్చివేతలు చేయించారు. ఈ సర్వే నెంబర్ల లో గతంలోనూ అక్రమ నిర్మాణాలు కూల్చివేయడం గమర్నహం. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోవడంతోనే తరచూ కబ్జాలకు గురవుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా అధికారులు మరోసారి కబ్జాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. కబ్జా భూములను రక్షించి జిహెచ్ఎంసి కి అప్పగించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ టి.నర్సింలు, ఎస్సై కిష్టా రెడ్డి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కాజిపల్లి అటవీ ప్రాంతంలో చిరుత ప్రత్యక్షం

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజీపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం కలకలం సృష్టిస్తోంది. బుధ వారం చిరుత సంచారంతో కాజిపల్లి గ్రామస్తులు భయాం దోళన వ్యక్తం చేస్తున్నారు. చిరుత సంచారం విషయం తెలుసుకున్న బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సాహిన్ అధికారులకు సమాచారం అందించారు. చిరుత ఆన వాళ్లను గుర్తించి బంధించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అటవీశాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రిపూట ఒంటరిగా బయటకు వెళ్లొద్దని అటవీ శాఖ ,పోలీసు అధికారులు గ్రామస్తులను హెచ్చరించారు.

# సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని కలిసిన సదాశివపేట కౌన్సిలర్ల బృందం



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
సదాశివపేట మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్ల బృందం జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకట్ స్వామిని టీజీఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి నేతృత్వములో మర్యాదపూర్వకంగా కలిసి వారిని పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా ఎన్నికైనటువంటి సదాశివపేట పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిర్రు, 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు , శజ్జీ భాయ్, గోపి ప్రియాంక, వాజీద్, గారెల గౌరీదేవి తుల్జారామ్, లక్ష్మీ ప్రియ,కుతేజ ఫాతిమ, గౌసియా బేగం, కొత్త గొల్ల లావణ్య, పాతదొడ్డి అనిత, శంకర్ గౌడ్,దుబాయ్ వాజీద్, పట్లూరి రోజా, ఎరుకలనర్సింలు, బేగరి అరుణ్, ఆకుల నిఖిత కౌన్సిలర్స్ అందరూ కలిసి మంత్రి కి పుష్పగుచ్చాన్ని అందించి ధన్యవాదములు తెలియ జేశారు. గెలిచిన కౌన్సిలర్లందరికి జిల్లా మంత్రి వివేక్ శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పెండింగ్‌లో ఉన్న పనుల ఆమోదం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, స్ట్రీట్‌లైట్లు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలకు నిధులు కేటాయించాలని కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. అలాగే పేదల గృహ నిర్మాణ పథకాలు వేగవంతం చేయాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి వివేక్ వెంకట్ స్వామి స్పందిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ప్రతిపాదించిన పనులను సంబంధిత అధికారులతో సమీక్షించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సదాశివపేటకు చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు పాల్గొన్నారు.



## గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేత

**అందోల్ మేజర్ న్యూస్ :**
అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బుధవారం 12 వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన సరస్వతి అందజేశారు. వార్డులో మహేశ్వరి సురేష్ లబ్దిదరుడికి నిర్మాణ పత్రాన్ని అందజేశారు. వార్డుల్లో పర్యటించి నిరుపేదలైన వారిని గుర్తించి ఖాళీ స్థలం ఉంటే ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ పథకం కింద ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సహకారంతో వార్డును సుందరంగా తీర్చిదిద్దించడమే తన లక్షమన్నారు. కాలనీలల్లో అలాంటి సమస్య ఉన్న తన ద్రుష్టికి తీసుకోరావాలని ఆమె సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

### 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్

**అందోల్ మేజర్ న్యూస్ :**



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం 11వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ తో కలసి మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డు లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుడికి ఇందిరమ్మ పథకం కింద మంజూరైన గృహ నిర్మాణ పత్రాలను ఆయన అందజేశారు. వార్డులలో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాన్ని అందజేస్తామన్నారు.

# రక్త దాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




సంగారెడ్డి లోని 35 వార్డులో కౌన్సిలర్ కడమంచి నర్సమ్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం,రక్తదాన శిబిరం బుధవారం ఘనంగా నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. కౌన్సిలర్ నర్సమ్మ ప్రసాద్ మాట్లాడుతూ అఖండ మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వార్డులో ఏ సమస్య ఉన్న జగ్గారెడ్డి తో మాట్లాడి పనులు చేపించే బాధ్యత నాదేనని ఆయన తెలిపారు. బాలాజీ హాస్పిటల్ వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నర్సమ్మ ప్రసాద్,డాక్టర్ శ్రీధర్,ప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

బుధవారం నాగ్సాన్ పల్లి గ్రామంలో మహిళ డ్వాక్రా సమైక్య భవన నిర్మాణం కొరకు బుధవారం సర్పంచ్ కాశీపురం రవికుమార్ భూమి పూజ నిర్వహించడం జరిగింది. సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ఈ నిధులు NREGS ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగిందని ఈ నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలుపుతూ గ్రామంలో అభివృద్ధి విషయంలో అందరూ పార్టీలకతీతంగా కలిసి రావాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనూష, గ్రామ ఉపసర్పంచ్ పాలాడి ప్రశాంత్ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు రవి, లత, సుమిత్ర, మంగమ్మ, నర్సింలు, సుధా, నరసింహా గౌడ్, మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్,గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు గ్రామ డ్వాక్రా మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పసిబిడ్డ హత్య నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



సీపీఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండలం కుమ్మెర జాతరలో రెండు నెలల పసిబిడ్డను కాలితో తన్ని హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.అట్రాసిటీ, హత్యా కేసులు నమోదు చేయాలిరజకులు, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులపై హత్యా కేసుతో పాటు అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబంపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఆయన కోరారు. పోలీసుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంబంధిత సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.సర్పంచ్ సస్పెన్షన్, బాధితులకు న్యాయం ఈ ఘటనతో సంబంధం ఉన్న గ్రామ సర్పంచ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని, ముఖ్యమంత్రి స్పందించి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఎం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం




**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో పెత్తందారులు బీసీ లపై దాడులు విధ్వంసాలకు పాల్పడటం దారుణం నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భ ంగా రజక దంపతులు స్వామి వారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా ఆరజకులపై దాడి చేయడం దుర్మర్గపు చర్య, కుటుంబ సభ్యులు దాడి జరపొద్దని,బాధితులు పెత్తందారుల కాళ్లపై పడి దండం పెట్టిన కనికరించని ఆ పెత్తందారులు బిడ్డను కాళ్లతో తన్ని విసిరేయడంతో పసి బిడ్డ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి మరణించడం అత్యంత బాధాకరం ఈ విదంగా పెత్తందారులు కృరంగా కిరాతకంగా మానవత్వానికి మచ్చ తెచ్చేవిదంగా దౌర్జన్యం చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం అవుతుందని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వధూవరులను అశీర్వాదించిన సర్పంచ్

**కోహిర్ మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన ఝరాసంగం గ్రామంలో జరిగిన వివాహ మహోత్సవం బుధవారం జరిగింది. ఈ వివాహ వేడుకలో చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ విద్యా సాగర్, గ్రామ పెద్దలు సంగన్న పాటిల్, యువ నాయకులు మామిడ్గి నర్సింలు, విజయకుమార్ లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళ్యాణ వేదికపై నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందజేసి అభినందించిన అనంతరం అక్షింతలు తలపై వేసి వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు. ఈ పెళ్లి వేడుక కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు యాదయ్య, అశోక్, గోవర్ధన్, బిచ్చయ్య, జైపాల్, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# నుతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నాగ్వార్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ లక్ష్మణ్ సోదరుడు ప్రవీణ్ మేఘన వివాహం బుధవారం నాడు రంగ రంగ వైభవంగా జరిగింది ఈయొక్క వేడుకకు ముఖ్య అతిథిగా ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందు స్వీకరించి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది అండగా ఉంటామని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయికుమార్, మునిపల్లి ప్రధాన కార్యదర్శి శశి కుమార్, రాయికోడ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, మాజీవరం వైస్ చైర్మన్ తుకారం మాజీ ఎంపిటిసి నిరంజన్, సర్పంచ్ లు, నరేష్ కుమార్ ,మారుతి, మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, మండల నాయకులు టొపాల రాములు, పండరి చింటూ, మరియు బంధుమిత్రులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పర్యటన

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ చందన రవీందర్ బుధవారం పర్యటించారు. వార్డులోని పలు వీధులను సందర్శించి స్థానిక పరిస్థితులను, పారిశుధ్య పనులను వారు స్వయంగా పరిశీలించారు. వార్డు పర్యటనలో భాగంగా 10వ వార్డు కౌన్సిలర్ కోట బాబు వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువలు, సి.సి. రోడ్లు, వీధి దీపాల సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని విన్నవించారు. విన్నపాలపై సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్ చందన రవీందర్ మాట్లాడుతూ.. వార్డుల అభివృద్ధికి తమ పాలకవర్గం కట్టుబడి ఉందని, ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చైర్‌పర్సన్ పదవి చేపట్టిన తర్వాత మొదటిసారి తమ వార్డుకు విచ్చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని, కౌన్సిలర్ కోట బాబు, వార్డు ప్రజలు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# వంటిమామిడి మార్కెట్‌ను సందర్శించిన సిద్దిపేట పోలీస్ కమిషనర్

## - ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ బుధవారం ములుగు మండల పరిధిలోని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్‌ను ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ పరిసరాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రాకపోకల క్రమబద్ధీకరణపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా కమిషనర్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, వర్తకులు, పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా మాట్లాడుతూ... మార్కెట్ కు వచ్చే భారీ వాహనాలు, లారీలు రాజీవ్ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలలోనే నిలపాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెవెన్యూ, మార్కెటింగ్ మరియు పోలీస్ శాఖలు ఒకరికొకరు సహకరించుకుంటూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్ లోపల, బయట క్రమశిక్షణ పాటించేలా వ్యాపారస్తులు పోలీసులకు సహకరించాలని, అక్రమ పార్కింగ్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సామాన్య ప్రజలకు, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వాహనాల రాకపోకలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానిక పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గజ్వేల్ ఏసీపీ నర్సింలు, గజ్వేల్ రూరల్ సీఐ రవి రాజు, స్థానిక ములుగు ఎస్ ఐ రఘుపతి, మార్కెట్ కమిటీ అధికారులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి రూ.6116, పట్టుచీర అందజేత

**అందోల్ మేజర్ న్యూస్ :**

సర్పంచ్ ఎన్నికల్లో తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా బుధవారం అందోల్ మండల పరిధిలోని కంసాన్పల్లి గ్రామానికి చెందిన బుసనెల్లి శ్రీనివాస్ కూతురు అఖిల పెళ్లి సందర్భంగా రూ.6116, తోపాటు పట్టుచీరను గ్రామ సర్పంచ్ తెనుగు సునీత మహిపాల్ అందజేశారు. ఆమె వివాహ కార్యక్రమానికి హాజరై హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాము ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుపరిచి ప్రజల మన్ననలు పొందుతామని ఆమె అన్నారు. గ్రామ అభివృద్ధి, ప్రజల అభివృద్ధి ధ్యేయగా పనిచేస్తామని ఆమె అన్నారు.



# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శ్యామలకు రూ.20 వేల ఆర్థిక సహాయం

## - ఆపన్న హస్త మిత్ర బృందం 120వ సేవా కార్యక్రమం

**గజ్వేల్, మేజర్ న్యూస్:**

గజ్వేల్ పట్టణం ఆపన్న హస్త మిత్ర బృందం కార్యాలయం వద్ద బృందం 120వ సేవా కార్యక్రమం నిర్వహించారు. కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్న మహిళకు మందుల ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చుంచనకోట శ్యామల (40)కు పదేళ్ల క్రితం రెండు కిడ్నీలు పనిచేయకుండా పోయాయి. ఆమె భర్త ఎల్లాగౌడ్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ చికిత్స చేయించారు. రెండేళ్లకు పైగా డయాలసిస్ చేయించగా, కుటుంబంపై భారీ భారం పడింది. 2020లో శ్యామల తల్లి నర్సమ్మ కిడ్నీ దానం చేయడంతో మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఇందుకోసం కుటుంబానికి ఉన్న రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఎకరన్నర అమ్మకానికి పెట్టి చికిత్స ఖర్చులు తీర్చారు. ప్రస్తుతం శ్యామల ఒకే కిడ్నీతో జీవనం సాగిస్తోంది. ప్రతినెలా మందుల కోసం సుమారు రూ.30 వేల వరకు ఖర్చవుతుండటంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది అన్ని తెలిపారు. ఇటీవల మందులు సమయానికి అందక ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మళ్లీ ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. మిగిలిన అర ఎకరం భూమి చెరువు నీటిలో మునిగిపోతుండటంతో విక్రయించలేని పరిస్థితి నెలకొంది. గ్రామంలోని పెంకుటిల్లు దెబ్బతినడంతో ప్రస్తుతం అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వారి దయనీయ పరిస్థితి తెలుసుకున్న ఆపన్న హస్త మిత్ర బృందం అధ్యక్షుడు పాశికంటి బాలచంద్రం ఆధ్వర్యంలో రూ.20 వేల నగదు అందజేశారు. మరెవరైనా సహాయం చేయాలనుకుంటే 9346255858, 6300077903 నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కొల్లూరి శ్యాం ప్రసాద్, ఉపాధ్యక్షుడు కొలిచెల్మె స్వామి, సభ్యులు రాణి, రాజు, మహేష్, శ్రీకాంత్, రాంరెడ్డి, విజయ్, బిక్షపతి, ధనరాజ్, కరుణాకర్, వెంకటేష్, మంగలి సాయి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**



ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయా గ్రామపంచాయతీల్లో ఎన్నికైన వార్డు సభ్యులకు మార్చి 2న ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీవో ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.మార్చి 2నుంచి 7వరకు బేగంపేట,బెజ్జంకి,బెజ్జంకి క్రాసింగ్ చీలాపూర్,చీలాపూర్ పల్లి, దాచారం, దేవక్కపల్లి, గాగిల్లాపూర్, గూడెం, గుగ్గిళ్ళ, గుండారం గ్రామాల వార్డు సభ్యులకు.మిగిలిన గ్రామాల వార్డు సభ్యులకు 8నుంచి 13 వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం రోజున కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని 15358 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని, అవసరమైన మెడిసిన్స్ లో ఏఎన్ఎం ను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశ్నాపత్రాల స్టోరేజ్ కేంద్రాల వద్ద మరియు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి కుశాల్కర్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డిఎం ఆర్టిసి భవభూతి, డిపిఆర్ఓ రవికుమార్, ఎలక్ట్రిసిటీ డిఈ శ్రీనాథ్ , పోస్టల్ అధికారి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




# కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



చిన్నప్పటి నుంచి లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించేవరకు కష్టపడి కృషి చేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు రమాదేవి విద్యార్థులకు సూచించారు. కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ గైడెన్స్ పై ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆమె పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కష్టపడితేనే ఉత్తమ ఫలితాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రాథమిక మాధ్యమిక స్థాయి నుంచి విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి క్రమశిక్షణతో ఉన్నత ఫలితాలను సాధించేందుకు పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ బచ్చలి సత్తయ్య, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న...

# దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**దుబ్బాక /మిర్ దొడ్డి మేజర్ న్యూస్...**

నియోజక వర్గంలోనిమిరుదొడ్డి మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మంద అనూష లక్ష్మారెడ్డి. పబ్బతి స్వప్న భూపాల్ రెడ్డి. ఆకుల హారిక రాజు వల్లపు రెడ్డి సరస్వతి చంద్ర రెడ్డి లు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు.లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇల్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నమన్నారు. పేదల సంక్షేమం మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 108 ఆదిశంకరాచార్యుల విగ్రహాల ఏర్పాటు కు శ్రీకారం చుట్టిన బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి గిరి మహారాజ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



జగద్గురు ఆదిశంకరాచార్యుల అద్వైత తత్వాన్ని నేటి తరానికి తెలిపేందుకు 108 విగ్రహాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు బర్దిపూర్ ఆశ్రమ పీఠాధిపతి 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ అన్నారు. సంగారెడ్డి లో మీడియాతో బుధవారం ఆయన మాట్లాడారు. మొదటి విగ్రహాన్ని బర్దిపూర్ లోని ఆశ్రమంలో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. జగద్గురు ఆదిశంకరాచార్యుల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలో కూడా శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆయనతోనే సనాతన ధర్మం నేటికి ఉందని వివరించారు. సమావేశంలో 1008 మహామండలేశ్వర్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్, రంజోల్ రాజయ్య స్వామి, స్థానిక ఆశ్రమ అధ్యక్షుడు మడుపతి వీరేశం, కార్యదర్శి బసవేశ్వర్ కోశాధికారి రాజేశ్వర్ పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**మునిపల్లి మేజర్ న్యూస్ :**

విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మొగ్దుంపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మొగ్దుంపల్లి గ్రామానికి చెందిన ఎండి జమీల్ (40) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే రోజు మాదిరిగానే గ్రామ శివారులో గల తన పంట పొలానికి నీళ్లు పెట్టేందుకు బుధవారం వెళ్లాడు. అయితే అక్కడ ఏం జరిగిందో ఏమో కాని ప్రమాదవశాత్తు పంటకు పారుతున్న నీరుకు కరెంట్ రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య ఫరీన్ ఫాతిమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ నాయక్ తెలిపారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల



## -సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు సొంతింటి కల నెరవేరుతుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో బిట్ల నర్మదా యాదగిరి ల ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్లక్ష్యానికి గురైన పేద కుటుంబాలకు నేడు గౌరవంతో జీవించే అవకాశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. ప్రతి అర్హుడికి ఇల్లు అందే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం రెండింటిని రేవంత్ రెడ్డి సమానంగా ముందుకు తీసుకెళ్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ రాజేశ్వర ఆలయ చైర్మన్ బాగన్నగారి కరుణాకర్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, బిట్ల శ్రీనివాస్, ఎర్ర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు గైర్హాజర్..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమైయ్యాయి.పరీక్షా కేంద్రాన్ని సిట్టింగ్ స్క్వాడ్ సందర్శించి తనిఖీలు నిర్వహించారు.184 విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్టు పరీక్షల నిర్వహణాధికారి సుమన్ రాజా కల్యాణ్,డీఓ ఎల్లయ్య తెలిపారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి




**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దరు ప్రతి ఒక్కరు సహకరించాలని మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామ సర్పంచ్, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు శనిగారం సత్యనారాయణ అన్నారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ సత్యనారాయణ అధ్యక్షతనగా గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో 95% పైగా విద్యుత్ దీపాలు వెలిగేలా చూస్తున్నామని గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపడతామని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ లో వేయాలని సూచించారు. గ్రామంలో ప్లాస్టిక్ వాడకూడదని ప్లాస్టిక్ నిషేదించాలని తీర్మానించినట్లు తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, అంగన్వాడి సెంటర్, మహిళా సంఘాల పొదుపులపై, ఉపాధి హామీ పనులపై, నిర్మాణాలు, తో పాటు పలు అభివృద్ధి పనుల పై చర్చించినట్లు తెలిపారు. అనంతరం పిట్టల గూడెంలో పాఠశాల కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మిషన్ భగీరథ ఏఈ లక్ష్మి, గ్రామ ఉపసర్పంచ్ మంతెన భరత్ రెడ్డి, వార్డు సభ్యులు గట్టు సంతోష్, చింతల కావేరి, ముస్యాల గీత, రాగుల బాల్ నర్సయ్య, దొప్ప కిషన్, తుమ్మల శ్రీను కాలియా, అనూష, అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్ సీఐ లు రేషన్ డీలర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి...

**మిరుదొడ్డి ,మేజర్ న్యూస్......**



నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామ జాతరలో టిక్కెట్ లేదు అనే కారణంగా ఆలయంలోకి ప్రవేశించిన బీసీ చాకలి కుటుంబానికి చెందిన కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ మరియు రెడ్లు అత్యంత పాశవికంగా మహిళలపై దాడి చేసి,రెండు నెలల పసికందు బేబీ మౌనికను కాళ్ళతో తొక్కి చంపిన సంఘటన మానవ సమాజానికే సిగ్గుచేటని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ర్యాగట్ల చందు బుధవారం రోజున మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.ఈ సంఘటనలో నిందితులుగా ఉన్న తుకారాం రెడ్డి,సతీష్ రెడ్డి,మాధవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మధుసూధన్ రెడ్డి,అరెస్ట్ చేసి చట్ట పరంగా శింక్షించాలనీ డిమాండ్ చేశారు..పరారీలో ఉన్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచి వారికి తగిన శిక్ష పడేలా చూడాలన్నారు..అగ్రకుల దురహంకార ఆధిపత్యంతో జరిగిన ఈ దాడిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మరోసారి ఇలాంటి సమస్యలు పురవృతం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బాధ్యత తీసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి ఘటన జరగడం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిందితులకు శిక్ష పడేలా చూడాలన్నారు.నిందితులకు శిక్షపడేలా చర్యలు లేనిచో ధర్మసమాజ్ పార్టీ మరియు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# దుద్దెడలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

**మేజర్ న్యూస్, కొండపాక :**



సామాన్యులు అనుమతులు లేకుండా ఒక్క ఇటుక పేర్చినా దగ్గరుండి కూల్చివేసే అధికారులు ధనవంతులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్ని అక్రమ నిర్మాణాలు చేపట్టినా కూడా పట్టించుకోకపోవడం పై దుద్దెడ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా పంచాయతి కార్యదర్శి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. రాజీవ్ రహదారిని అనుకోని అక్రమ హోటల్ నిర్మాణం చేపడుతున్నా పట్టించుకోవడం లేదని సామాన్యులు చిన్న నిర్మాణం చేపట్టినా సుడా పర్మిషన్, నాలా కన్వర్షేషన్, గ్రామపంచాయతీ అనుమతి, బ్లూ ప్రింట్, ఎన్ఓసి, అని వంద కారణాలు చెప్పే సెక్రటరీ ఎలాంటి అనుమతులు లేకుండా కళ్ళముందే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు హోటల్ నిర్వాహకుల నుంచి భారీ మొత్తంలో నగదు ముట్టడం వల్లే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని సెక్రటరీ ధన దాహం అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి అండగా ఉందని, పేద, మధ్యతరగతి ప్రజలకు నిబంధనలు పాటించాలని చెప్పే అధికారులు... ధనవంతుల ధన ప్రవాహం వల్ల చూసి చూడనట్లు వదిలేస్తున్నారని, వారి అక్రమాలకు గొడుగు పడుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి......

**జిల్లా కలెక్టర్..... హైమావతి**

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ - 2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలన్నారు. సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

# ఎంపీ రఘునందన్‌రావుపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలపై బీజేపీ ముదిరాజ్ నాయకులు ఘాటుగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్ల భిన్న రాజకీయ సమీకరణాలు ఏర్పడిన నేపథ్యంలో పార్టీ పెద్దల నిర్ణయానికి కట్టుబడి మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు బీసీ అభ్యర్థికి మద్దతు ఇచ్చారని వారు స్పష్టం చేశారు. ఈ నిర్ణయాన్ని వక్రీకరిస్తూ నీల మధు ముదిరాజ్ ఎంపీని ముదిరాజ్ వ్యతిరేకిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం దురుద్దేశపూరితమని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో ఓటమి చెందిన అక్కసుతోనే వ్యక్తిగత విమర్శలకు దిగడం సమంజసం కాదన్నారు. పదేళ్లు అధికార పార్టీలో కొనసాగి పదవులు, ప్రయోజనాలు అనుభవించిన వ్యక్తి, పరిస్థితులు మారుతాయని గ్రహించి పార్టీ మారి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన తర్వాత ఇప్పుడు బీసీల పేరుతో రాజకీయాలు చేయడం ద్వంద్వ వైఖరిని సూచిస్తోందని విమర్శించారు.ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో ఇద్దరు బీసీ అభ్యర్థులు పోటీ చేసిన సందర్భంలో ముదిరాజ్ ఐక్యత గురించి మాట్లాడని వారు, ఇప్పుడు ఎంపీపై బీసీ ద్రోహి అన్న ముద్ర వేయడం రాజకీయ స్వార్థమేనని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి ఓటమికి కారణాలపై ఆత్మపరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు. రఘునందన్‌రావు పార్టీ మారకుండా ప్రజల్లోనే ఉండి, మూడు సార్లు పరాజయాలను ఎదుర్కొన్నప్పటికీ ధైర్యం కోల్పోకుండా పోరాడి ఎమ్మెల్యేగా, అనంతరం ఎంపీగా గెలిచి తన నిబద్ధతను నిరూపించుకున్నారని కొనియాడారు. ఆయన బీసీలకు, ముఖ్యంగా ముదిరాజ్ సమాజానికి ప్రాధాన్యం ఇస్తూ జిల్లా అధ్యక్ష పదవి సహా పలు మండలాధ్యక్ష స్థానాలు ముదిరాజ్ నాయకులకు కేటాయించారని గుర్తు చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లోని 20 వార్డుల్లో ఆరుగురు ముదిరాజ్ అభ్యర్థులకు బీఫారమ్‌లు ఇచ్చి అవకాశాలు కల్పించారని తెలిపారు.ముదిరాజ్ సమాజాన్ని వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవద్దని, తప్పుడు ఆరోపణలు వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఇకపై కూడా ఇలాంటి దుష్ప్రచారం కొనసాగితే తగిన రాజకీయ సమాధానం ఇస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 4వ వార్డు కౌన్సిలర్ రొట్టెల శ్రీను ముదిరాజ్, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, బీజేపీ సీనియర్ నాయకులు మామిండ్ల నాగు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రొట్టెల దాస్ ముదిరాజ్, కదుల ఎల్ల ముదిరాజ్, కాల సాయి ముదిరాజ్, శ్రీరామ్ కృష్ణ ముదిరాజ్, చిక్కుడు ప్రసాద్ ముదిరాజ్, దేవేందర్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, మధు ముదిరాజ్, టోనీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాలో అకాల వర్షానికి 3887 ఎకరాల్లో పంట నష్టం

తొగుట: సిద్దిపేట జిల్లాలో కురిసిన అకాల వర్షానికి 3887 ఎకరాల్లో మొక్కజన్న, సన్ ఫ్లవర్ పంటలకు నష్టం వాటిల్లింది. మంగళవారం డీఏవో స్వరూప రాణి తొగుట మండలంలో పంటలు దెబ్బతిన్న గ్రామాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.జిల్లాలోని 40 గ్రామాల్లో 1998 మంది రైతులకు సంబంధించి మొత్తం 3887 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. వీటిలో 1209 మంది రైతులకు 2356 ఎకరాల్లో మొక్కజొన్న, 789 మంది రైతులకు 1531 ఎకరాల్లో సన్ ఫ్లవర్ పంటలు దెబ్బతిన్నాయి.అత్యధికంగా దౌల్తాబాద్ మండలం మంతూరులో 202 ఎకరాల్లో మొక్కజొన్న, తొగుట మండలం లింగాపూర్ లో 83 ఎకరాల్లో సన్ ఫ్లవర్ పంటలకు నష్టం వాటిల్లింది. దెబ్బతిన్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాథమిక నష్టాన్ని అంచనా వేసి కలెక్టర్ కు నివేదికను సమర్పించనున్నారు. ఈ సందర్భంగా డీఏవో క్షేత్ర స్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికను పంపుతామని, ప్రభుత్వం నుంచి వచ్చే అదేశాల ప్రకారం నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు.

# కమ్మెర ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలి

## - నిందితులపై తక్షణ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్
## - ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో చోటుచేసుకున్న ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కుల వివక్షతో రజక కులానికి చెందిన చంద్రకళ ఆమె రెండు నెలల పసిపాపపై దాడి జరిగి పసిపాప మరణించిందని అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని కోరారు. ఈ మేరకు సిద్దిపేట జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బుడిగే మహేష్ మాట్లాడుతూ... ఈ ఘటనకు కారణమైన ముత్యం రెడ్డి, తుకారాం రెడ్డి, ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి సతీష్ రెడ్డి, కూపెందర్ రెడ్డి తదితరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కమ్మెర పసిపాప మరణం రాష్ట్ర ప్రభుత్వానికి మరణ శాసనం వంటిదని, ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కర్ల రాజేష్ నిర్బంధ మృతి నుంచి కమ్మెర ఘటన వరకు దళితులు, బడుగు బలహీన వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారి, స్థానిక శాసనసభ్యులు వెంటనే స్పందించి చట్టబద్ధ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో వివిధ ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమ కార్యాచరణ చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు ఆదాస్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము వినోద్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు కొల్తూరు మల్లేష్, కొక్కొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు నర్సింగరావు, బస్వాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుని రవి గౌడ్

**నర్సాపూర్:**



నర్సాపూర్ మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా రవి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ తెలిపారు, బుధవారం నాడు మల్లన్న గుడి సమీపంలో మండల డీలర్ల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ప్రధాన కార్యదర్శిగా కె నర్సింలు, కోశాధికారిగా సుధాకర్, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా రమేష్ గౌడ్,శంకరయ్య, రమేష్ గుప్తా, అశోక్ జనార్ధన్ గౌడ్ లు ఎన్నికయ్యారు,ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్లు జైపాల్, ఫయుముద్దీన్, గోపాల్ గౌడ్,దశరథ,రాజు,విక్రమ్, శ్రీశైలం,రాజు గౌడ్,కుమార్, ప్రభాకర్, చందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, తో పాటు ఇతర ఇతరులకు పాల్గొన్నారు,

## సమాఖ్య భవనానికి నిర్వహిస్తున్న శంకుస్థాపన

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మండలంలోని మల్కాపురం గ్రామంలో బుధవారం మహిళా సమాఖ్య భవనానికి శంక పన చేశారు. సర్పంచి రాజేశ్వరీ సుభాష్ భవన నిర్మాణానికి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వెంకట్, ఉపసర్పం మంజుల, నాయకులు నారాగౌడ్, పెర్మల్ గౌడ్, సుభా ఐకేపీ ఏపీఎం శకుంతల, సీసీ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్పై అవగాహన

**పెద్దశంకరంపేటే మేజర్ న్యూస్**




పేటలోని పీఎం శ్రీ పాఠశాల జడ్పీజీహెచ్ఎస్లో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మీద అవగాన కల్పించారు. గైడెన్స్ నిపుణులు సంతోష్ శ్రీధర్లు విద్యార్థులకు పదోతరగతి, ఇంటర్లలో అత్యధిక మార్కులు పొందిన వారికి ఎలాంటి అవకాశాలు ఉంటాయి ఏమేమి కోర్సులు తీసుకుంటే ఎలాంటి ఉద్యోగాలు సాధించవ్చనే అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశం, ఉపాధ్యాయులు రాములు, రాధిక, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రంగంపేటలో రంగనాయక స్వామి ఉత్సవాలు

**మూడు రోజులపాటు జరిగే కార్యక్రమాలను ఏర్పాటు చేసిన ఆలయ అభివృద్ధి సమితి......**

**శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు**



**కొల్చారంమేజర్ న్యూస్.....**
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని రంగంపేటలో 17 వందల శతాబ్దంలో రెడ్డి రాజుల కాలంలో నిజాం రాజులచే ఆడపులిగా పిలువబడ్డ రాని శంకరమ్మ దత్తపుత్రుడైన సదాశివరెడ్డి కాలంలో ఆలయం నిర్మించబడినదిగా చరిత్ర ద్వారా తెలియ వస్తుంది. ఇక్కడి స్వామివారి విగ్రహం పూర్తిగా శ్రీరంగంలోని స్వామి వారిని హోలీ ఉండడం కనిపిస్తుంది. శ్రీరంగం నుంచి మహా ప్రసాదాన్ని తీసుకువచ్చి అఖండ దీపములచే స్వామివారిని నెలకొల్పారు నేటి నుంచి మూడు రోజులపాటు నిత్య హోమం జరగనుంది. రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం పూజారుల ద్వారా పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. నేడు గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు హోమం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఉంటుంది. 27న శుక్రవారం వేద పారాయణం ద్వారా తోరణ, విష్ణు సహస్ర పారాయణం పూజాది కార్యక్రమాలు. 28న శనివారం ధ్వజ కుంభ ఆరాధన, మహా పూర్ణాహుతి, విగ్రహ మూర్తి స్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. ఆలయ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు.



## విద్యే భవిష్యత్తు

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

మండల నాగసానిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య భవిష్యత్తు అని, పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలన్నారు. 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నసీరుద్దీన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు

### ఇంటర్మీడియట్ విద్యాధికారి- మాధవి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

బుధవారం నాడు జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర తెలుగు,హిందీ , ఉర్దూ, సంస్కృతం , అరబిక్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.మొదటి సంవత్సర పరీక్షలలో జనరల్ విభాగం లో 6035 గాను 6021 విద్యార్థులు హాజరైనారు. ఒకేషనల్ విభాగంలో 625 గాను 601 విద్యార్థులు పరీక్షకు హాజరైనారు.జిల్లాలో మొదటి రోజు హాజరు శాతం 99.42 % గా నమోదైంది. ఈ సంవత్సరం ఐదు నిమిషాలు నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులందరూ సమయానికి పరీక్షా కేంద్రాల కు చేరుకున్నారు. జిల్లాలో ఉన్న పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం పర్య వేక్షించారనీ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నూతన సాంకేతికతో అధిక దిగుబడులు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

రైతులు నూతన సాంకేతికతతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఏరువాక శాస్త్రవేత్త డా రంజిత అన్నారు. బుధవారం పేట రైతువేదిక భవనంలో ఆత్మ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులు కొత్త పద్ధతులు అవలంభించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. వరిలో విత్తుట, శ్రీ పద్ధతి, వెదజల్లుట, పత్తిలో అధిక సాంద్రత, విత్తుట, సేంద్రియ ఎరువులు, పాస్ఫో బాక్టీరియా, 13 కోస్పైరుల్లం, ట్రైకోడర్మా వంటివి వాడటం వల్ల అధిక దిగబడులు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన రైతులకు ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఏఓ నాగంకృష్ణ, ఏఈఓలు వినీత్, అఖిల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాశిస్సులు తెలిపిన..

# దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి..



బుదవారం నుండిప్రారంభం అయిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గంలోని విద్యార్థిని విద్యార్థులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితంలో ఒక కీలకమైన మలుపు అని పేర్కొన్నారు. మీరు ఏడాది పొడవునా కష్టపడి చదివిన పాఠాలను ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు. పరీక్షల సమయంలో ఆందోళనకు లోనుకాకుండా ప్రశాంతంగా ప్రతి ప్రశ్నకు సమగ్రంగా సమాధానాలు ఇవ్వాలని కోరారు. మీ శ్రమే మీ విజయానికి బాటవేస్తుందన్నారు. మంచి ఫలితాలు సాధించి మీ తల్లిదండ్రులకు గురువులకు గర్వకారణం కావాలన్నారు. ఈ పరీక్షలు మీ భవిష్యత్తు లక్ష్యాలకు పునాది రాయిలాంటివి. పట్టుదలతో ముందుకు సాగితే విజయం మీ సొంతమవుతుంది అని తెలిపారు. దుబ్బాక నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

# కోనేరును పున:ప్రక్షాళన చేస్తున్న గ్రామస్తులు యువత



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మండల పరిధిలోని ధర్మాజీపేట గ్రామంలో ఉన్న దాదాపు 400 సంవత్సరాల చరిత్ర గల పురాతనమైన శివాలయంలోని కోనేరు శిథిలావస్థకు చేరినందున పురావస్తు కట్టడాలు కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో గ్రామ యువత ముందుకు రావడం జరిగింది. ఈ కోనేరు పునఃప్రక్షాళన కార్యక్రమం వేద సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు ఎంతో ఉత్సాహంగా పాల్గొని కోనేరు ఆలయ పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేద సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారి సందీప్ మాట్లాడుతూ యువత ఇలాగే ముందుకు వచ్చి ప్రాచీన కట్టడాలను మన సంస్కృతిని కాపాడుకుంటూ గ్రామ అభివృద్ధికి దోహదపడాలని తెలిపారు. ఇట్టి కోనేరు పునఃప్రక్షాళన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన వేద సేవా ఫౌండేషన్ వారికి గ్రామ పెద్దలు యువకులు శివాలయం కమిటీ సభ్యులు సన్మానించి ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు, 8వ వార్డు కౌన్సిలర్స్ విష్ణు వర్ధన్ రెడ్డి. మెరుపుల సాయి కుమార్ గౌడ్ గ్రామ పండితులు విజయ లక్ష్మణ శర్మ సందుగుల లక్ష్మణాచార్యులు(వేద పండితులు),శివాలయం అధ్యక్షులు కారంపురి రవి నాగరాజు గౌడ్ లోకాని నర్సింలు,సుతారి కనుకయ్య గ్రామ యువకులు రామస్వామి శంకర్ సాయి కృష్ణ రాజశేఖర్ సాయితేజ దివిటీ రాజు సురేష్ నరేష్ భాను సందేశ్ రవితేజ బాబు రవి బొల్లి సాయి విజయ్ అరవింద్ మనోహర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి......

**మద్దూర్/మేజర్ న్యూస్...**



గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని మండలంలోని జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ కోరారు. బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ఇంటింటికి మంచినీరు అందేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ వాటర్ మెన్ కు సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ప్రణాళిక, ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక సరఫరా, గ్రామంలో ప్లాస్టిక్ నిర్మూలన, సీసీ కెమెరాలు ఏర్పాటు తోపాటు పలు అంశాలపై గ్రామ పాలకవర్గ సమావేశంలో తీర్మానాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ బందారం పరుశరామ్ గౌడ్, వార్డు సభ్యులు నర్మేట శ్రీరాములు, లంబ మంజుల, యాసరేని మంజుల, పోతిరెడ్డి కావ్య, నాగులపల్లి సంపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం..

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. నేత్ర వైద్య శిబిరాన్ని సర్పంచ్ బిగుల్ల మోహన్ ప్రారంభించారు. ప్రముఖ నేత్ర వైద్యులు గ్రామస్తులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు చేశారు. కార్యదర్శి రాకేష్,ఉప సర్పంచ్ శశివినీత్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ప్రభుత్వానికి రెండేళ్ళైనా ఉప కాలువలపై ఉలుకు లేదు ..

**నీరున్నా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం..**

**ఉప కాలువలు నిర్మించి సాగునీరు అందించాలి..**


**దుబ్బాక నియోజకవర్గం సాగునీటి సమీక్షలో..**

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..**

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గం పై కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి వివక్ష చూపుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి. ఆందోళన వ్యక్తం చేశారు. కెసిఆర్ హయాంలో కొండపోచమ్మ మల్లన్న సాగర్ ప్రాజెక్టు లు ప్రధాన కాలువలు నిర్మించుకొని సాగునీరుపారించుకున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వొచ్చి రెండేళ్లు గడిచినా సాగునీటి పై ఉలుకు పలుకు లేదని ఆయన విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గం లోని మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు పరిధిలో సాగునీటి సమస్యలపై గజ్వేల్ లోని నీటిపారుదల శాఖ కార్యాలయం లో నీటిపారుదల రెవెన్యూ శాఖ ల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గం లోని గ్రామ గ్రామానికి సాగునీటి స్థితిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రధాన కాలువలు ఉప కాలువల భూసేకరణ పరిహారం పరిస్థితి పనుల పురోగతి ని అడిగి తెలుసుకున్నారు. ఇర్కోడు ఎత్తి పోతల కార్యక్రమం కు నిధులున్నా పంప్ హౌస్ పనులు పూర్తి చేయకపోవడంపై మెగా కాంట్రాక్టర్ లపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్లుగా ఉప కాలువల ఉసెత్తని ప్రభుత్వం ప్రధాన కాలువలలో పూడిక కూడా తీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పూడిక తీయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. దుబ్బాక నియోజకవర్గం కు మల్లన్న సాగర్ కొండపోచమ్మ ప్రాజెక్ట్ ల ద్వారా రామాయంపేట కాలువ శంకరం పేట కాలువ ఉప్పర్ పల్లి కాలువ దుబ్బాక ప్రధాన కాలువల ద్వారా 10, 11, 12, 13 ప్యాకేజీ ల ద్వారా సాగునీటి సౌకర్యం ఉందన్నారు. తమ ప్రభుత్వ హాయంలో ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి ప్రధాన కాలువలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉప కాలువలు పూర్తి కాకపోవడంతో పక్కన నీళ్లున్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రధాన కాలువలు ఉప కాలువల నిర్మాణం కోసం రెవిన్యూ నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం కు ఎన్నో సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని నేడు అధికారుల సహకారం తో నిర్వహించడం జరిగిందన్నారు. దుబ్బాక నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ప్రాంతమని ఈ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. చొరవ తీసుకొని వెంటనే ఉప కాలువల నిర్మాణం జరిగేలా చూడాలని ఆయన కోరారు. రైతులు తామే స్వయంగా ప్రోక్లేయినర్ తో కాలువలు తవ్వుకుంటున్నా మెగా ఏజెన్సీ వారు కనీసం సహకారం అందిస్తలేరని ఆందోళన వ్యక్తం చేశారు. ఉప కాలువలు పూర్తి అవుతేనే నియోజకవర్గంలో 1.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. గతంలోఎన్ని కాలువలకు భూసేకరణ చేశారు. ఎన్ని కాలువల నిర్మాణం చేపట్టారు. కొత్తగా చేపట్టాల్సిన కాలువల నిర్మాణం గురించి చర్యలు చేపట్టాలన్నారు. పాత రేట్ల కు రైతులు ఒప్పుకోవడం లేదని. కాలువలకు సంబంధించిన భూసేకరణపై పూర్తిస్థాయిలో పూర్తి చేయాలన్నారు. భూసేకరణ ప్రారంభం కాగానే కాలువల త్రవ్వకాలు మొదలు పెట్టాలన్నారు. ఉప కాలువలు పూర్తి చేసి నీటిని అంధించినప్పుడే పూర్తి స్థాయిలో న్యాయం చేసినట్లు అవుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో సాగునీటి వ్యవస్థ పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని. సీఎం రేవంత్ రెడ్డి. దృష్టికి తీసుకెళ్లి పనులు జరిగేలా చూస్తామని తెలిపారు.

కార్యక్రమం లో గజ్వేల్ సిద్దిపేట నీటిపారుదల శాఖ ఎస్ ఈ లు సుధా కిరణ్ లక్ష్మణ్ లతో పాటు ఈఈ లు డీఈ లు ఏ ఈ ఈ లు తహసీల్దార్ లు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తూప్రాన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీనివాస్ చారి

**మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు**



**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని బుధవారం తూప్రాన్: కె శ్రీనివాసాచారి రచించిన “21వ శతాబ్దంలో మానవవాదం” అనే రచనను తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి రాష్ట్ర సచివాలయంలో ఆవిష్కరించారు. అనంతరం, తూప్రాన్ మున్సి పాలిటీ పరిధిలో గత అనేక సంవత్సరాలుగా స్వచ్ఛందంగా అవినీతి వ్యతిరేక పోరాటం చేస్తూ ప్రజల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న సామాజిక కార్యకర్త, విద్యావేత్త, తూప్రాన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు కె. శ్రీనివాసాచారి గారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. గజ్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తూంకుంట నర్సారెడ్డి గారి సమక్షంలో తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ళ జ్యోతి కృష్ణ ముదిరాజ్, కౌన్సిలర్ నాగరాజు గౌడ్, జింక మల్లేష్ మరియు జిల్లా స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యకర్తల కోరిక మేరకు శ్రీనివాసాచారి గారిని పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలన కోసం శ్రీనివాసాచారి గారి అనుభవం మరియు సేవలు పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని తెలిపారు. గత మున్సిపల్ ఎన్నికల్లో శ్రీనివాసాచారి ఒకటవ వార్డులో చేసిన వీరోచిత ప్రచారం కారణంగా ఓటు బ్యాంకు బాగా పెరిగిందని, ఆయన తోడ్పాటు కాంగ్రెస్ పార్టీకి అవసరమని భావించిన అధినాయకత్వం గత కొంతకాలంగా శ్రీనివాసాచారితో సంప్రదింపులు జరుపుతున్నారు. అందరితో, అన్ని సంస్థలతో, అన్ని పార్టీల నాయకులతో సఖ్యంగా ఉంటూ వస్తున్న శ్రీనివాసాచారి, ప్రజాస్వామ్య సంస్కరణలకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తూ, ఆయన రాజకీయాల్లోనూ క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. 2009 నుండి తూంకుంట నర్సారెడ్డి గారితో సన్నిహితంగా ఉంటూ వస్తున్న శ్రీనివాసాచారి ప్రజాపక్షం వహించి, ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు, తూప్రాన్, గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజలు, ఓటర్లు, అన్ని పార్టీల కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయం, ప్రస్తుత వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కార్యక్రమం:

**కొడిపల్లి మేజర్ న్యూస్ :**




మండల పరిధిలోని తునికి గ్రామ రైతు వేదికలో బుధవారం నాడు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) సౌజన్యంతో రైతులకు ప్రకృతి వ్యవసాయం మరియు ప్రస్తుతం వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పామ్ ఆయిల్ సాగు, మట్టి నమూనా సేకరణ విధానం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరువాక లైవ్ పామ్ మేనేజర్ జాన్సన్, కూల్చారం ఏఓ శ్వేత పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది. రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని ఏఓ స్వప్న రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఒ స్వప్న, ఏఈఓ లు సాహితి, నరేందర్, గౌతమి, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాన

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ను బుధవారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేశ్ విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి, చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్, పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీనివాస్ ,బాలమణి,పోలీస్ సిబ్బంది నవీన్, రైటర్ రాజు, పాల్గొన్నారు.



## జడ్ చెరువులో ఉపాధి హామీ పనులు ప్రారంభం..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలోని జెడ్ చెరువు తండాలో బుధవారం ఉపాధి హామీ పనులను సర్పంచ్ బాబు నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ కూలీలకు కల్పిస్తున్న 100 రోజుల పని కాలాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామస్తుల ఆర్థికాభివృద్ధికి ఉపాధి పనులు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,గ్రామ ప్రముఖులు, కూలీలు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**పెద్ద శంకరంపేట. మేజర్ న్యూస్**



మండల పరిధిలోని కమలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గా అవంతిక ప్రధానోపాధ్యాయులుగా శివ సాయి. ఉపాధ్యాయులుగా చరణ్, కృష్ణ ,శివ సాయి, మణిందర్, బాబు, ప్రేమలత, సంధ్య, సుజన్, దీక్షిత, భాను శ్రీ వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యత భావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలు ,దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సుజిత్ కుమార్, ఉమాప్రసన్నలు పర్యవేక్షించారు.

## మహిళా సమైక్య భవనం భూమి పూజ:



**కొల్చారంసూర్య మేజర్ న్యూస్...**

ఐదేళ్ల కాలంలో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతానని కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అన్నారు. ఎన్నారై జీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు అయినవి అని సర్పంచ్ తెలిపారు.గ్రామంలో మహిళా సమైక్య భవనం నిర్మాణానికి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్(గజిని)ఉప సర్పంచ్ చలం నర్సింలు భూమి పూజ చేసి ముగ్గు పోసి పనులు ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ భవనంనిర్మాణం వల్ల మహిళలు మీటింగులు మరియు వారి అభివృద్ధి కోసం చర్చించుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ వార్డు సభ్యులు సదాల నర్సింలు మానేపల్లి సావిత్రి కాదూరి సుశీల రామంజం రామ మహిళా సంఘ సభ్యులు చలం నాగరాణి కాదూరు శోభ మహిళా సంఘం సి ఏ అశోక్ కౌడిపల్లి లక్ష్మి దాది నగరానికి కన్నెబోయిన అనిత స్కూల్ చైర్మన్ నాగమణి బక్కి బాణయ్య గ్రామ యువకులు చింతల సురేందర్ చలం రాములు దాది కృష్ణ పితిరి శీను తిమ్మకుపల్లి సుధాకర్ కదూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం...

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో కడవెరుగు వెంకటస్వామి(38) బుధవారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుని కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేనందున బుధవారం కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అసైన్డ్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైండ్ల నందు కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అక్కల దుబ్బరాజు,సోమన్న మహిపాల్, కాస కైలాస్, గోపరి పెంటయ్య, సోమన్న సుధాకర్,బానోత్ స్వామి, భీములు,కుక్కదు, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**మునిపల్లి మేజర్ న్యూస్:**



మండలంలోని పోల్కంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు, రాయికోడ్ మునిపల్లి ఏఎంసీ మాజీ డైరెక్టర్ కుమ్మరి శేఖర్ కుమారుడి మహేష్ – భవాని వివాహం కంకోల్ లక్ష్మీ కన్వెన్షన్ లో అంగరంగా వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తదితర సాయికుమార్ , మండల నాయకులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మాజీ జడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, సీనియర్ నాయకుడు పైతర మొగులయ్య, ఖమ్మంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేతరి మాణయ్య, పోల్కంపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బోయిన సంగమేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర సురేష్, పోల్కంపల్లి ఆంజనేయులు , గొర్రెగట్టు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

## మాజీ జెడ్పీటిసి కొలన్ బాల్ రెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**




గెలుపు ఓటములు క్రీడల్లో సహజమేనని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి అన్నారు. బుధవారం బొల్లారం డివిజన్ పరిధిలోని బీసీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో శివరాత్రి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలుగా నిలిచిన జట్టుకు 20వేల రూపాయల నగదు బహుమానాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కలుగుతుందన్నారు. విజేతగా నిలిచిన జట్టును అభినందించారు. ఔత్సాహిక క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర , జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. క్రీడాకారులకు సంపూర్ణంగా సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు నందు, సాయి, గోస్, లడ్డు, గణేష్ , సాయి, కాలనీవాసులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భయం తడబాటు లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయండి..

## డాక్టర్ సలావుద్దీన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

నిన్నటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు డాక్టర్ సలావుద్దీన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకొని అధైర్యం పడక ఆత్మవిశ్వాసంతో తడబాటు లేకుండా కష్టపడి చదివిన దాన్ని నెమరేసుకుని ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి ప్రతి ప్రశ్నకు జ్ఞానం జ్ఞాపక శక్తి తో తప్పులు లేకుండా మంచి చేతి వ్రాత తో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత మార్కులు సాధించాలని అన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చి వారి కలలను, మీ కలలను సాకారం చేయాలని అన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి తమ కళాశాలకు తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులోగీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డు

**పటాన్ చేరు మేజర్ న్యూస్...**



.గీతం అధ్యాపకుల కృషి మరోసారి విద్యారంగ నిపుణుల ప్రశంసలను అందుకుంది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీధర్ ఫైనాన్స్ ట్రాక్ లో మొదటి స్థానం పొంది, ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సమావేశంలో ఆయన ఈ ప్రశంసలందుకున్నారు.'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికన డాక్టర్ శ్రీధర్ సమర్పించిన పరిశోధనా పత్రం సమీక్ష మండలి మన్ననలను చూరగొంది. ఇది ఎంతో వాస్తవికంగా, లోతైన పరిశోధనతో, చక్కని భావ ప్రకటనలో ఎంతో స్పష్టంగా ఉందని ప్రశంసించింది. సదస్సు నిర్వాహక కమిటీ కూడా ఈ పత్రం విద్యాపరంగా అభిప్రాయాలను సూటిగా వెల్లడించిందని, సమావేశ ఇతివృత్తానికి సంబంధించిన ఔచిత్యానికి అనుగుణంగా ఉందని పేర్కొంది.గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తాతో సహా గీతం నాయకత్వం ఈ విజయాన్ని సాధించిన డాక్టర్ శ్రీధర్ ను అభినందించింది. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించమని ఆయనను ప్రోత్సహించింది.

***గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం***

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళులర్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా జాతీయ గీతం స్మారకోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే.భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# సమైక్య భవనాలకు భూమి పూజ..

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట తిప్పనగుల్ల, వెంకటాపూర్ (కె) గ్రామాలలో బుధవారం ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీఎం అశోక్, ల ఆధ్వర్యంలో మహిళ సమైక్య భవనాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.గ్రామ సమైక్య భవనాలకు కృషిచేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు చల్మెటీనరేందర్,మంజుల రమేష్,ముత్యాలసరిత మధుసూదన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ శరత్, సైట్ ఇంజనీర్ రవీందర్,సీసీలు అమృత,వెంకటరాజ్యం, రవీందర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,నసీరుద్దీన్ మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,ఉపసర్పంచ్ స్వర్ణలత రాములు, కార్యదర్శులుశ్యామల, నర్సింలు,రాము,ప్రేమ, అకౌంటెంట్ స్వామి,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్, మల్లేశం, కిషోర్,యాదగిరి, గరుగులసుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిపల్లి హనుమాన్ ఆలయ పునఃప్రతిష్ట..



రామాయంపేట, రామాయంపేట మున్సిపల్ పరిధి కోమటిపల్లిలో బుధవారం నాటి హనుమాన్ ఆలయ పున ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మదనపల్లి హనుమంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన యజ్ఞోమ కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఇక్కడ పురాతన ఆలయాన్ని కూల్చి కొత్తగా నిర్మించడం అభినందనీయమని హనుమంతరావు హనుమాన్ మాలదారులను అభినందించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, దేవుని రంజిత్ ,లంబాడి రవి , కొక్కు ప్రవీణ్ , పర్సనల్ సెక్రటరీ రంగా రాజకిషన్ కాంగ్రెస్ నాయకులు చింతల స్వామి, రమేష్ రెడ్డి,పుష్పాంజలి లు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యులైన వేళ

**రామాయంపేట, మేజర్ న్యూస్**



రామాయంపేట మండలం పరిధిలోని సుతార్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు.పాఠశాలలో విద్యార్థులే ఒక రోజు పాటు ఉపాధ్యులై తమ తోటి వారికి పాఠాలు చెప్పారు.ఇందులో డీఈఓ అక్షయ్, ఎం ఈ ఓ గా గౌతమ్,హెచ్ ఎం గా అవంతిక ,ఉపాధ్యాయులుగా సాత్విక సంయుక్త దివ్య లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజుగౌడ్ ఉపాధ్యాయులు సుధాకర్ శ్రీనివాస్ జిపి స్వామి లు పాల్గొన్నారు.



# ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాం విజయవంతం

**ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రం ప్రారంభం.**

**ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదల.**

**ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్ . కాంతి వెస్లీ..**




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి లోని ప్రభుత్వ ఐటీఐ, ఏటీసీ సెంటర్‌లలో అవుట్‌గోయింగ్ శిక్షణార్థుల కోసం ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ ఎన్ . కాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సంధర్భముగా డైరెక్టర్ కాంతి వెస్లీ మాట్లాడుతూ. ఆధునిక టెక్నాలజీతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ప్రారంభించిందని, ఇక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఇంటర్‌ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. పరిశ్రమల వాస్తవ పని పరిస్థితులపై అవగాహన కల్పించడం, ఆధునిక నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాల మెరుగుదల ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటే స్థానిక యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు . ప్రభుత్వ ఏ టి సి సెంటర్లు యువత ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 13 విభిన్న ట్రేడ్స్‌కు చెందిన 279 మంది శిక్షణార్థులు పాల్గొన్నారు. పరిశ్రమల ప్రతినిధులతో విద్యార్థులు ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలకు సమాధానాలు పొందారు. ఈ సందర్భంగా పలు పరిశ్రమలు ఎంపిక చేసిన శిక్షణార్థులకు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన వారికి రూ. 10,000 నుండి రూ. 15,500 వరకు స్టైపెండ్తో ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ అవకాశాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉప డైరెక్టర్ ఎస్. రాజా, ప్రభుత్వ ఐటీఐ సంగారెడ్డి ప్రిన్సిపాల్ డి. తిరుపతి రెడ్డి, ప్రభుత్వ ఐటీఐ పటాన్‌చెరు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రావు, ఏటీవో కలీమ్ బెగ్, టీవోలు మహేష్ రాఘవేంద్ర బిల్లా, ఈ.ఎస్. కళ్యాణి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్య సాధనకు కృషి చేయాలి.

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్**

**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి:-**




జిల్లాలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు జరిగేలా చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్ ఏ ఈ ఓ లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3,750 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాలని లక్ష్యం కాగా, ఈ దిశగా రైతులను ప్రోత్సహిం చాలని అన్నారు. కలెక్టరేట్ సముదాయంలోని ఆడిటోరియంలో బుధవారం వ్యవసాయ, ఉద్యానవన, సెరికల్చర్ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓ లతో ఆయిల్ పామ్ సాగు పురోగతిపై క్లస్టర్ల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పటికే జిల్లాలో 1,850 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు జరిగిందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు లాభాలపై రైతులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించి , లక్ష్యానికి మించి అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా యూరియాకు ఎలాంటి కొరత లేదని సరిపడి యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్ణిత సమయంలోగా చేయాలనీ సూచించారు. రైతు బీమా కు సంబంధించి క్లియర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్, గోద్రెజ్ సంస్థ జనరల్ మేనేజర్ స్వీటీ , ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు,ఏ.డి ఏ లు, ఏ.ఈ.ఓ లు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఇలాంటి భయం ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు వ్రాయండి.

**రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్**



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

నిన్నటి నుండి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థిని, విద్యార్థులకు బేతేస్తా పరిశుద్ధాత్మ ప్రార్థన మందిరం పులి లొంక రేజింతల్ శివార్ న్యాల్కల్ మండల్ రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ పాస్టర్ ఆదివారం నాడు మందిరంలో పరీక్ష రాసే విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకొని అధైర్యం పడక ఆత్మవిశ్వాసంతో తడబాటు లేకుండా కష్టపడి చదివిన దాన్ని నెమరేసుకుని ప్రశ్న పత్రాన్ని క్షుణ్ణంగా చదివి ప్రతి ప్రశ్నకు జ్ఞానం జ్ఞాపక శక్తి తో తప్పులు లేకుండా మంచి చేతి వ్రాత తో పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మీ కుటుంబ సభ్యులకు మంచి పేరు తెచ్చి వారి కలలను, మీ కలలను సాకారం చేయాలని అన్నారు. మంచి ఉత్తీర్ణత సాధించి తమ కళాశాలకు తమకు విద్య బుద్దులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని రెవరెండ్ డాక్టర్ ప్రశాంత్ బెంజిమెన్ సూచించారు

# ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రశాంతం

**సంగారెడ్డి,మేజర్ న్యూస్ ప్రతినిధి....**


జిల్లాలో నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా బుధవారం ప్రథమ సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృత భాషా పేపర్ల పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్ తెలిపారు. మొత్తం 18,179 మంది విద్యార్థులకు గాను 17,616 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో జనరల్ కోర్సుకు చెందిన 16,438 మంది, వృత్తి (వొకేషనల్) కోర్సుకు చెందిన 1,178 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం 563 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. అందులో జనరల్ కోర్సుకు చెందిన 414 మంది, వృత్తి కోర్సుకు చెందిన 149 మంది విద్యార్థులు ఉన్నారు. మొత్తం హాజరు శాతం 96.90%గా నమోదైంది. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలిపారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు కన్వీనర్/డీఐఈఓ 2 పరీక్ష కేంద్రాలను, డీఈసీ సభ్యులు 11 కేంద్రాలను, హెచ్‌పీసీ సభ్యులు 4 కేంద్రాలను, ఫ్లయింగ్ స్క్వాడ్లు 11 కేంద్రాలను, సిట్టింగ్ స్క్వాడ్లు 8 కేంద్రాలను తనిఖీ చేసినట్లు గోవింద్ రామ్ తెలిపారు.

# జిన్నారంలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు**

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపల్ పరిధిలో ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో తెలుగు మొదటి సంవత్సరం పరీక్షలు జరగగా మొత్తం 228 మంది విద్యార్థులకు గాను 220 మంది హాజరయ్యారు. 8 మంది గై హాజరయ్యారు. విద్యార్థులు సీసీ కెమెరాలు నిఘాలు పరీక్షలకు హాజరయ్యారు. కాగా పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. కేంద్రం వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తు, భద్రతా చర్యలు చేపట్టారు.



# "మెకానికల్ బాజా సే ఇండియా 2026, 19వ జాతీయ స్థాయి ఇంజనీరింగ్ బగ్గీల పోటీకి శ్రీకారం చుట్టిన బివిఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల".......







**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

నర్సాపూర్, పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి కళాశాలలో దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే 19వ ఎడిషన్ బాజా సే ఇండియా 2026, రాజా సే ఇండియా మెకానికల్ బాజా ఏం భాష విభాగం, ఆధ్వర్యంలో, బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీవీఆర్ఐటీ), నర్సాపూర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్‌టియు హైదరాబాద్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ టి కిషన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నర్సాపూర్ నిర్వహిస్తున్న ఏం భాజ సే ఇండియా ప్రారంభోత్సవంలో, ముఖ్య అతిథి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్, అంతర్గత దహన యంత్రాల నుండి ఎలక్ట్రిక్ వాహనాలకు మారుతున్న నేటి యుగంలో, అభివృద్ధి చెందుతున్న ఈ వి టెక్నాలజీల చుట్టూ ఉన్న అనిశ్చితుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా మరియు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల ప్రభావంతో వేగంగా మారుతున్న ప్రకృతి దృశ్యంలో, విద్యార్థులు ఆచరణాత్మక మరియు ఆచరణాత్మక అనుభవాన్ని పొందడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారుబాజావంటి కార్యక్రమాలు విద్యార్థుల బహిర్గతం, విశ్వాసాన్ని పెంపొందించడం మరియు కంపెనీలు చురుకుగా కోరుకునే నైపుణ్యాల అభివృద్ధికి గణనీయంగా దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఆహ్వానం కోసం బి.వి.ఆర్.ఐ.టినిర్వహణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారుబలరాజ్ సుబ్రమణ్యం, ఛైర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, బాజా సే ఇండియా, స్వాగత ప్రసంగంలో వారు మాట్లాడుతూ ఈ పోటీ అనుభవాత్మక విద్యకు జాతీయ వేదికగా ఎలా ఎదిగిందో వివరించారు. పరిశ్రమ--విద్యాసంస్థల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరుస్తూ, భవిష్యత్ మొబిలిటీ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో బాజా సే ఇండియా ట్రైలర్ మరియు టీజర్ ప్రదర్శించబడింది. దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను ఎలా పెంపొందిస్తుందో వివరిస్తూ ఈ వీడియోలు కార్యక్రమానికి బలమైన నేపథ్యాన్ని అందించాయి.శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం గారు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ, "మా విద్యాసంస్థలో సాంకేతిక విద్యాభివృద్ధి మరియు వినూత్న కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తాం. వరుసగా మూడో సంవత్సరం బాజా సే ఇండియా నిర్వహించడం మా గౌరవం. యువ ఇంజినీర్లు నేర్చుకుని, సృజనాత్మకతను ప్రదర్శించి, ప్రతిభను చాటుకునే వేదికగా ఈ పోటీ నిలుస్తుంది" అని అన్నారు.టైటిల్ స్పాన్సర్ ప్రతినిధిగా శ్రవణ్ కుమార్, టెరిటరీ మేనేజర్ -- రిటైల్, నిజామాబాద్, బిపిసిల్ వారు మాట్లాడుతూ పరిశ్రమల భాగస్వామ్యం విద్యార్థుల అభివృద్ధికి ఎంత ముఖ్యమో వివరించారు.అరుణ్ జౌరా, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, జీకే టైర్ ట్రై ×మాట్లాడుతూ, సుస్థిరత, భద్రత, మరియు ఆవిష్కరణలపై తమ సంస్థ కట్టుబాటును వెల్లడించారు. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని వాస్తవ జీవిత సవాళ్లకు అన్వయించుకునే వేదికగా ఎం భాజ నిలుస్తుందని అన్నారు.లలిత పాత్ర, కో-కన్వీనర్, బాజా సే ఇండియా, వారు మాట్లాడుతూ పోటీలో వైవిధ్యం మరియు సమగ్రతకు ప్రాధాన్యతనిచ్చే చర్యలపై వివరించారు. ఇది కేవలం సాంకేతిక నైపుణ్యాలనే కాకుండా నాయకత్వ లక్షణాలు మరియు జట్టు సహకారాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.సయ్యద్ అలీ కన్వీనర్, బాజా సే ఇండియా 2026, ఎ= మీట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశ్రమలతో ప్రత్యక్ష అనుసంధానం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ వేదిక ద్వారా కంపెనీలు ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించగలుగుతున్నాయని, విద్యార్థులకు ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతోందని తెలిపారు. అనంతరం కృతజ్ఞతలు తెలియజేశారు.మెకానికల్ బాజా సే ఇండియా జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళీకృష్ణ తన మార్గదర్శకాల ప్రకారం ఈ కార్యక్రమం చాలా సజావుగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొంటున్నారు. బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే, శ్రీ మనోనిత్ సింగ్ అన్ని విభాగాధిపతులు, డీన్‌లు మరియు ఫ్యాకల్టీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆతిథ్య సంస్థ ప్రతినిధులు, పరిశ్రమ భాగస్వాములు మరియు సాంకేతిక నిపుణులు పాల్గొని పోటీ పరిమాణం, లక్ష్యాలు, మరియు విద్యార్థులపై దీని ప్రభావం గురించి మీడియాతో పంచుకున్నారు.బాజా సే ఇండియా గురించి బాజా సే ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించబడే బాజా సే ఇండియా ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతి గది బయట అనుభవాత్మక విద్యను అందించే జాతీయ స్థాయి పోటీ. అమెరికాలో సే ఇంటర్నేషనల్ ద్వారా ప్రారంభమైన మినీ భాజా సే నమూనాను అనుసరించి, భారత్లో బాజా సే ఇండియా గా అభివృద్ధి చెందింది.దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల విద్యార్థులు జట్లుగా కలిసి ఒక ఆల్-టెరైన్ వాహనాన్ని రూపకల్పన చేసి, డిజైన్ చేసి, తయారు చేసి, స్టాటిక్, డైనమిక్ మరియు నాలుగు గంటల ఎండ్యూరెన్స్ పరీక్షల ద్వారా తమ ప్రతిభను నిరూపిస్తారు.2007లో కేవలం 27 జట్లతో ప్రారంభమైన ఈ పోటీ, నేడు 200కి పైగా జట్లతో బహుళ విభాగాలుగా విస్తరించింది. ప్రస్తుతం ఏం భాజ (ఇంటర్నల్ కంబషన్), ఈ బాజా(ఎలక్ట్రిక్ హెచ్ బాజ (హైడ్రోజన్/ సిఎన్జి మరియు ఏ బాజా (ఆటోనమస్) విభాగాలుగా నిర్వహించబడుతోంది.

